కాకాణితో ఆదాల భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నెల్లూరు కేంద్ర కరాగారంలో రిమాండ్ లో ఉన్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములకత్తైఅయనను పరామర్శించించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కాకాణితో మాట్లాడుతూ పార్టీ అంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ములాకత్ నేపథ్యంలో ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న పార్టీ తాజా పరిస్థితులు, ఇతర అంశాలపైన కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆదాలతోపాటు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, కొండేటి నరసింహారావు, షేక్ మొయిద్దీన్, ఆగాల శ్రీనివాసులురెడ్డి, షేక్ ఖలీల్ స్వర్ణ జీవన్ ప్రసాద్, సంధానీబాషా, బెల్లంకొండ వెంకయ్య,ముత్తంగి రామయ్య,నవీన్ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 21 జూన్ 2025. 4 పేజీలు

రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

సబ్ కలెక్టర్. తిరుమణి శ్రీ పూజ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: రైతులకు సంబందించిన రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని శాఖవరం సచివాలయంలో రెవెన్యూ గ్రామసభ తహసిల్దార్ నయీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ హాజరైనారు. ఈ సందర్భంగా సచివాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. రైతులు

2

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : యోగా అంటే శ్వాస మీద ధ్యాసేనాకానే కాదుయోగ అంటే శరీరాన్ని మనసును ఒకటిగా నిలిపి, మనపై మనకు నియంత్రణ కల్పించి, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంలను పెంపొందిస్తూ. ఉదాసీనత, ఆత్మనూన్యత, డిప్రెషన్ లను తగ్గించే అద్భుత ఆరోగ్య సాధనం....నిత్య జీవన విధానంప్రతి రోజూ యోగ సాధన చేస్తే శరీరానికి, మనస్సుకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలుచేస్తుంది. నిత్య యవ్వనంతో మోహం తేజోమయంగా కనిపిస్తుంది. ఆసుపత్రులకు పోనవసరం లేని ఆరోగ్య భరోసా లభిస్తుంది.నిత్యం యోగా సాధన చేస్తే శక్తి, సౌష్టవం మెరుగై శరీర ధృఢత్వం పెరుగుతుంది. శరీరంలో కొవ్వు తగ్గించి, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. మానసిక ప్రశాంతత కలిగి ఒత్తిడిని గణనీయంగా తగ్గిస్తుంది. ఆరోగ్యకరమైన శ్వాస,నిశ్వాసలతో ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి హృదయ సంబంధిత వ్యాధుల ముప్పుతగ్గుతుంది. మానసికంగా యోగా చాలా విశేషమైన ప్రయోజ నాలను అందిస్తుంది.ఓర్పు, ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతుంది. అదే సమయంలో ఆత్మ నూన్యతభావం, ఉదాసీనత, డిప్రెషన్ తగ్గుతుంది. ఇంతేకాకుండా ఆధ్యాత్మికంగా మానవత్వం, దయ, క్షమ వంటి విలువలు పెరుగుతాయి. ధ్యానం ద్వారా అంతర్గత శాంతి లభిస్తుంది. జీవితతత్వం గురించి అవగాహన పెరుగుతుంది. మానసిక భావోద్వేగాలను నియంత్రి స్తుంది.యోగా చేయడం వల్ల శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. నిత్యం యోగా చేస్తూ ఉన్నప్పుడు మనం మన శరీరాన్ని, మనసును వివరంగా తెలుసుకుంటాము. ఇది మనలో స్వీయ విశ్వాసాన్ని పెంపొంది స్తుంది. దాంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. యోగా వల్ల శరీరంలో 'సెరోటానిన్' అనే హ్యాపీ హార్మోన్ విడుదల అవుతుంది. దీనివల్ల డిప్రెషన్, మానసిక అలసట తగ్గుతుంది. ధ్యానం మరియు శ్వాస అభ్యాసాల ద్వారా మనం మనసుపై నియంత్రణ సాధించగలగడం సాధ్యమవుతుంది. ఇది కోపం, అసహనం లాంటి ప్రతికూల భావాలపై నియంత్రణను పెంచుతుంది. జిల్లాలో

2లో

తీరు మారదా..........

అంగన్వాడీలలో కమ్ముకున్న అలసత్వం

విశాలాంధ్ర – ఉలవపాడు : ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు ఎప్పుడూ ఏదో ఒక నిర్లక్ష్యంతో వార్తల్లో కనిపించడం వారికి పరిపాటి అయితే గత కొంతకాలంగా ఉన్న సిడిపిఓ కార్యకర్తలను గాడిలో ఉంచి సమయపాలన పాటించేలా అన్ని చర్యలు చేపట్టింది. అయితే ఉలవపాడు లోని ఒకరిద్దరు కార్యకర్తలని నిండుగా నమ్మి వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం వలన వెళ్లే సమయంలో కొంత అప్రఖ్యాతి కూడగట్టుకొని మంచి పేరుతో వెళ్ళవలసిన అధికారిని కొందరు సిబ్బంది నీ గుడ్డిగా నమ్మడం చేత కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు .ఇప్పుడు నూతనంగా వచ్చిన సిడిపిఓ గతంలో చేసిన అనుభవాలు ఉండటం చేత ఎవరిని ఎక్కడ పెట్టాలో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో తెలుసుకొని గతంలో మాదిరిగా కొందరు అంగన్వాడి కార్యకర్తలకు అధిక ప్రాధాన్య ఇస్తే వారు కూడా కష్టపడి పనిచేసి చెడ్డ పేరు సంపాదించుకొని వెళ్లిపోయిన వారి మాదిరిగానే వీరు కూడా అప్రఖ్యాతి కూడగట్టుకోవాల్సి వస్తుంది కావున వచ్చిన సిడిపిఓ ఎప్పటికప్పుడు తనిఖీలు చేసుకుంటూ సూపర్వైజర్ల మీద పూర్తిగా బాధ్యతలు వదలకుండా కార్యకర్తలను పర్యవేక్షించుకుంటూ అంగన్వాడీలను గాడిలో పెట్టి సక్రమమైనటువంటి పాఠశాల నిర్వహణకు కృషి చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు ముఖ్యంగా మండల కేంద్రమైన ఉలవపాడు లోని ఒక బాధ్యతారాహిత్యం కలిగిన కార్యకర్త తమకు ఉన్నటువంటి ధన బలం చేత అధికారులు సైతం వారి ఇంటికి పిలిపించుకొని వారి చేత తమ ఇంట్లోనే ప్రాజెక్టు కార్యాలయం నడిపించిన సంఘటన లేకపోలేదు ఎవరైనా ఆఫీసుకు వస్తే సూపర్వైజర్లు మరియు సిబ్బంది ఎక్కడుంటారని అడిగితే ఫలానా కార్యకర్త ఇంటి దగ్గర ఉండవచ్చు ఒకసారి అక్కడ ట్రై చేయండి అని చెప్పిన సందర్భాలు కూడా లేకపోలేదు ఇప్పుడు వచ్చిన సిడిపిఓ కి మండలం పై గట్టి పట్టు ఉన్నందువలన అలాంటి సంఘటన జరగకుండా చూసుకుంటారని కొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే గతంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో బుద్ధిగా విధులు నిర్వహించిన కార్యకర్తలు ఇప్పుడు కొత్త సీడీపీ రాగానే నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తున్నారు. కొన్ని పాఠశాలలైతే ఇంకా తెలుసుకోలేదు పిల్లల సేకరణ జరగలేదు. పిల్లలందరూ ప్రైవేటు పాఠశాల తరలి వెళ్లిపోతుంటే చూస్తూ మాకెందుకులే మాకు పట్టింది కాదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు నూతనంగా వచ్చిన సిడిపిఓ ఒకసారి అందరినీ పరిశీలించుకుని ఏఏ పాఠశాల వాళ్ళు ఎంతమంది పిల్లల్ని అంగన్వాడిలో చేర్పించారు అంగన్వాడీలో చదువు పూర్తి చేసుకున్న వారిని ఎంత మందిని ప్రభుత్వ పాఠశాలలు తరలించారు పరిశీలించుకుని కార్యకర్తలను కట్టడి చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ

గోడ ప్రతులను ఆవిష్కరించిన ఉపకులపతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని"యోగంధ్ర–2025" కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయఆవరణలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ"యోగ సాధన ద్వారా శరీరాన్ని శక్తివంతంగా, మనసును ప్రశాంతంగా మార్చుకోవచ్చు. ఈ తరుణంలో యువత యోగాన్ని నిత్యచర్యగా చేసుకోవడం అనివార్యంగా మారింది. విశ్వవిద్యాలయం ఎప్పుడూ సంప్రదాయ విలువలు మరియు ఆరోగ్య సంస్కృతిని ప్రోత్సహించడంలో ముందుంటుంది. ఈ యోగా దినోత్సవం విద్యార్థుల్లో ఆరోగ్యపరమైన అవగాహనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది,"అన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ"యోగ సాధన మన దైనందిన జీవితంలో భాగమైతే, అది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా మన ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. యోగా అనేది శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి గట్టిన పునాదిగా నిలుస్తుంది. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో ముఖ్యమైనవిగా నిలుస్తాయి," అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఎన్ఎస్ ఎస్ సెల్ నయాగో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.జూన్ 21, 2025 ఉదయం 6:30 గంటలకు, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో "యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ " నినాదంతో మాస్ యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, యన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయశంకర్ అల్లం, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ డాక్టర్ సిహెచ్. వెంకట్రాయులు, డిప్యూటీ రిజిస్ట్రార్ సి ఎస్. సాయి ప్రసాద్ రెడ్డి, సహాయక రిజిస్ట్రార్ డాక్టర్ సుజయ్ కుమార్, యన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బివి సుబ్బారెడ్డి,విద్యార్ధిని విద్యార్థు పాల్గొన్నారు.

ఎఓకు ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో గత అగ్రికల్చర్ అధికారిగా విధులు నిర్వ హించిన ఎఓ జహీర్ భాషా కు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శు క్రవారం వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు శాలువా పూలమాలతో సత్కరించారు. సుమారు ఐదు సంవత్సరాలుగా మనుబోలులో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన జహీర్ భాషా మండలం అందరి ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణయ్య, విఏ ఏ లు :ఇషాద్ ,అమూల్య, తేజ, శ్రీదేవి, లలిత, శిరీష, ప్రతాప్ ,ప్రశాంత్, సుధా పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు స్కూల్ బుక్స్ పంపిణి

విశాలాంధ్ర-కలువాయి : కలువాయిలోని అంగన్వాడి స్కూలు లో రాపూరు సిడిపిఓ సునంద శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్ర ˇమంలో సూపర్వైజర్లు, రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర-కావలి: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కావలి పట్టణంలోని విట్స్ కాలేజీ పక్కన గల మినీ స్టేడియంలో కావలి పురపాలక సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొంటున్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, కావలి నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-కావలి: సామాజికవేత్త మాలకొండ రెడ్డి సమాజంలో ప్రతి ఒక్కరూ యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా జీవించవచ్చునని లోక్ ఆదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన భారతదేశ నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులు పౌరులు ప్రజాప్రతినిధులు యోగాపై అవగాహన పెంచుకొని నిరంతరం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని తెలిపారు. పౌరులు డాక్టర్లు మేధావులు ఆరోగ్యవంతమైన భారతావని నిర్మించడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు.

పెయింట్ వర్కర్స్ యూనియన్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- కందుకూరు : పట్టణంలోని కోటారెడ్డి నగర్ లో ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కే మురళి, వై. ఆనందమోహన్ లు మాట్లాడుతూ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ఏర్పడి ఐదు సంవత్సరాల అయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి, కార్యదర్శి కంకణాల చిన బ్రహ్మయ్య, బిట్రా శ్రీను, గేరా నరేష్, పాలిటి మాలకొండయ్య, ముప్పాళ్ల రాంబాబు, పాలేటి రామకోటి, గేరా పవన్, మొగిలి యెహోను పాల్గొన్నారు.

విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో బిసి చైతన్య వేదిక సమావేశం

విశాలాంధ్ర -రాపూరు : విజయవాడలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో బి.సి. చైతన్య వేదిక అధ్వర్యంలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర కమిటీ సమావేశం జరి గింది. ఈ కార్యక్రమానికి బిసి చైత న్య వేదిక జాతీయ అధ్యక్షులు వీర వల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించా రు ఈ సమావేశంలో బిసి ఉద్యమ తక్షణ అవసరాలు 'భవిష్యత్ కార్య చరణ పై చర్చ జరిగింది. ఈ కార్యక్ర మానికి ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ, బిసి,మరియు మైనారిటీస్ యునై టెడ్ ఫోరం నాయకులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాపూరు స్థానికులు యునైటె డ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరీఫా పాల్గొనడం జరిగింది. యునైటెడ్ ఫోరం తరపున డాక్టర్ బిఆర్ అంబే త్కర్, పూలేల చిత్రపటాన్ని బిసి చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులకు ఇవ్వడం జరిగింది.

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం: కలెక్టర్

(మొదటి పేజి తరువాయి) సామూహిక యోగాకు ఏర్పాట్లు పూర్తి:కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యోగాను ప్రతిఒక్కరి జీవితంలో ఒక దినచర్యగా మార్చాలన్నదే ప్రధాన లక్ష్యంగా గత నెలరోజులపాటు జిల్లా అంతటా యోగాంధ్ర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించారు. పర్యాటక కేంద్రాల్లో మెగా యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగా గురువులను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారు. నేడు జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో విశాఖపట్టణంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ప్రముఖులు పాల్గొంటుండగా, జిల్లాలో సుమారు 10లక్షల మంది 7000 ప్రదేశాల్లో సామూహిక యోగాలో పాల్గొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుంది.

పదవులతో బాధ్యతలు పెరిగాయి

విశాలాంధ్ర-ముత్తుకూరు: పార్టీ పదవులు ఇవ్వడంతో తమకు బాధ్యతలు మరింత పెరిగాయని నూతనంగా ఎన్నికైన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్ , మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు దావా పెంచలరావు , మండల పరిశీలకులు బిల్లు చెంచురామయ్య లు మండల కేంద్రంలోని షాదీ మంజల్లో జరిగిన మండల పార్టీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మండల అధ్యక్ష పదవికి పోటీకి జరగగా పంటపాలెం సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు పడాల నర్సారెడ్డి ప్రతిపాదించగా, పైనాపురం సాగునీటి సంఘం అధ్యక్షులు ముసునూరు రామ్మోహన్ రెడ్డి బలపరచడంతో మల్లికార్జున యాదవ్ మండల పార్టీ అధ్యక్షులుగా ప్రకటించారు. అనంతరం మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా మాచిరెడ్డి శేఖర్ రెడ్డి నీ నార్కెలపల్లికి చెందిన పబ్బారెడ్డి గోపాలకృష్ణారెడ్డి ప్రతిపాదించగా, కొత్తపల్లి రమేష్ కుమార్ బలపరచడంతో శ్రీధర్ రెడ్డి ఎన్నిక కూడా ఏకగ్రీవంగా ముగిసింది. అనంతరం పార్టీ నూతన మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఎన్నికైన నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ లు మాట్లాడుతూ మనలోని టిడిపి నాయకులు కార్యకర్తలు తమను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో తమకు పార్టీలో పని చేసేందుకు మరింత బాధ్యత పెరిగిందని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో తాము ఈ పదవులు పొందామని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంటపాలెం సాగు నీ సంఘం అధ్యక్షులుముసుకూరు మురళీధర్ రెడ్డి, బ్రహ్మదేవుమ్ సాగునీటి సంఘం అధ్యక్షులుఆలూరు విష్ణువర్ధన్ రావు టిడిపి తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులుకొత్తపల్లి రమేష్ కుమార్,ఏఎంసి డైరెక్టర్ రౌతు సురేఖ,మాజీ ఎంపీపీ నన్నం దీనయ్య ,పైనాపురం సర్పంచ్ కావలి విజయ కుమార్ , నాయకులు ముత్యం గౌడ్,విక్రమ్ రెడ్డి ,అక్కయ్యగారి ఏడుకొండలు,రాగాల శివకృష్ణ ,మామిడాల శ్రీనివాసులు దండు శ్రీనివాసులు ,బోలిగర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ సమస్యలను

(మొదటి పేజి తరువాయి) తమ సమస్యలపై అర్జీలను సబ్ కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా వారి సమస్య లను పరిష్కరించాలని అన్నారు. రైతుల నుండి వచ్చిన అర్జీలను గ్రామంలో ఉన్న విఆర్ఓ నే పరిష్కరించాలని అన్నారు.ఏమైనా సమస్య లు ఉంటే నా ద్రుష్టి కి తీసు కొని రావాలని అన్నారు. వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపల పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నయీమ్ అహ్మద్ ,ఆర్ ఐ ప్రసాద్, మండల సర్వేయర్ గోపిరెడ్డి, వీఆర్వో సర్వేయర్ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రెవిన్యూ డే

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డేను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ ఓ ఏ మురళి మాట్లాడుతూ ప్రజా పాలనలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు కరోనా, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు వంటి సందర్భాలలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర అన్నారు ప్రతిక్షణం ప్రజా సేవలో ఉన్న జూన్ 20వ తేదీని రెవిన్యూ డే జరుపుకుంటున్నామన్నారు. అనంతరం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక తాసిల్దార్ ఎల్ రామ్మోహన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంబ శివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలం లోని 1నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థుల కు ఉచితంగా నోట్ పుస్తకాలను ట్రస్ట్ చెర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయులకు శుక్రవారం పంపిణీ చేశారు. నాలుగు లక్షలు వెచ్చించి నోట్ పుస్తకాలకు పంపిణీ చేయడం పట్ల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఉపాధ్యాయ సంఘాలు కంచి పరమేశ్వర రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్,
జకారియా బందర్ రోడ్. సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	పులి బలరామిరెడ్డి, పులి సుభాషిణి, పులి హనుమంత రెడ్డి LP0000000110149	11- నవంబరు-24 07-నవంబరు-24 నాటికి రూ.811551	సర్వే నం.306, అసెస్‌మెంట్ నం.2564, జిర్రావారిపాలెం గ్రామం, కలిగిరి గ్రామ పంచాయతీ, కలిగిరి మండలం, నెల్లూరు, కలిగిరి, నెల్లూరు, కలిగిరి మండలం, ఆంధ్రప్రదేశ్-524224, మొత్తం 3560 చదరపు అడుగుల ప్రదేశం. హద్దులు: ఉత్తరం: పి అంకిరెడ్డి ఇల్లు, దక్షిణం: సిమెంట్ రోడ్డు, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: ఎ మహేంద్ర ఇల్లు.	లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 18-జూన్ -2025

తేదీ: 21.06.2025
ప్రదేశము: నెల్లూరు
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శివరాం అభిమానులు శుక్రవారం మధ్యాహ్నం కందుకూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ నందు 500 మందికి ఉచితంగా స్వీట్లు, భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, ప్రముఖ కాంట్రాక్టర్ రావూరి రామకోటయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నెల్లూరు జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు చుండూరి శ్రీనివాసులు, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు, ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గద్దం నవీన్, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర, గౌడపేరు ప్రసాద్ రావు, కసుకుర్తి నవరత్నం, కట్టా శ్రీనివాసులు, కందుకూరు పట్టణ బిసి సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు, బెల్లం రామ్ లాల్, మధిర మధు, వేముల ప్రసాద్, ఉన్నం వీరస్వామి, మేడా మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయంలో "రెవెన్యూడే"

విశాలాంధ్ర -చిట్రగుంట : రెవిన్యూడే సందర్భంగా బోగోలు మండల తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తాసిల్దార్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో రెవిన్యూ వ్యవస్థ ఔనత్యాన్ని వివరిస్తూ, రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందించే వివిధ రకాల సేవలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం రెవెన్యూ శాఖలో సేవలందించి పదవి విరమణ చేసిన గ్రామ రెవెన్యూ అధికారి మాల్యాదిని సత్కరించడం జరిగింది. ఫై కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సర్వే అధికారి వై.నాగశేఖర్, కావలి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్.శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్ భరత్ మరియు కార్యాలపు సిబ్బంది, గ్రామరెవెన్యూ అధికారులు సర్వేశాఖ మరియు గ్రామరెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీ నందు పర్యటించిన బొబ్బేపల్లి

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు మండలం రాజోలపాడు గిరిజన కాలనీను సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శుక్రవారం పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పడలేదని పేరు కూడా లిస్టులో లేదని స్థానిక గిరిజనులు తెలియజేయడం జరిగింది. వెంటనే సచివాలయం సిబ్బందితో మాట్లాడి వాళ్లకి రేషన్ కార్డు నమోదు చేయించి వెంటనే తల్లికి వందనానికి సంబంధించిన అప్లికేషన్ ఫిలప్ చేసి ఇవ్వడం జరిగింది. పంచాయతీ కాలువలో ప్లాస్టిక్ కవర్లు పేరుకుపోయి మురుగు కాలవలో నిల్వ ఉండిపోయి దోమలతో దుర్వాసనతో అల్లాడిపోతున్నారని తమ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీనిపై మండలాధికారులకి తెలియజేసి త్వరగా కాలువలు క్లీన్ చేసే ప్రక్రియను చేపడతామని హామీ ఇవ్వడంతో పాటు వాళ్లకి ఆధార్ కార్డులు , రేషన్ కార్డులు లేకపోతే త్వరగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి ,మనుబోలు మండల నాయకులు ఆనంద్ బాబు శరత్ బాబు ,సుధీర్, యస్వంత్, సునీల్, నరసింహులు, కంటే సుధాకర్, బెజవాడ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు స్కూల్ బుక్స్ అందజేత

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టులోని రాపూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడీ కార్య కర్తలకు సిడిపిఓ సునంద శుక్రవా రం ప్రీస్కూల్ బుక్స్ పిల్లలకు పిపి వన్ పిపి2 పాఠ్యపుస్త కాలను అందజేయడం జరిగింది 3o పిల్లలు కు పి పి1 4o పిల్లలకు పి పి 2 పాఠ్య పుస్తకాలు అందజేయ డం జరిగినది వీటి తో పాటు నవచే తన జాతీయ చట్టం పుట్టిన ప్ప టినుండి 3సం రల వరకు ప్రేరణ గర్భస్తా శిశువు కు గర్భధారణ దశ నుచ్చే శారిక మానసిక ప్రేరణ కొరకు నావచేతన క్రదీపిక మరియు ఆధా ర్ శీల 3 సం నుండి6 సం పిల్లలు సమగ్రభివృద్ధి కొరకు పిల్లలు లో శరీరక మానసిక భావాద్యగా సామ జిక భాష నైపుణ్యాలను సంతృలయ కంగా అభివృద్ధి చేయడం కొరకు ఆధార్ శిల నవచేతన కరదీపికల ను అంగన్వాడీ కేంద్రాలకు అందించ డం జరిగిందని సిడి పిఓ సునంద తెలియజెసారు.

వేసవిలో అధికారులు అందుబాటులో ఉండి సేవలందించాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-మనుబోలు: వేసవికాలంలో వైద్య ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అందుబాటులో ఉండి మండల ప్రజలకు సేవలు అందించాలని ఎంపీపీ వజ్రమ్మ వెల్లడించారు. మండల కేంద్రమైన మనుబోలు ఎండిఓ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ అజ్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎంపీపీ మాట్లాడుతూ వైద్య ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. వైద్యులు తమ పాత్రను ఎండాకాలంలో చురుగ్గా పోషించాలని కోరారు. అదేవిధంగా మంచినీటి సౌకర్యం ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని కోరారు. ముఖ్యంగా మండల అధికారులు మండల ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని దీనిపై రేపటి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతానని అన్నారు. వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో అన్నదాత సుఖీభవ పథకం రైతుల ఖాతాల్లో జమ కానుందని తెలిపారు. మండలంలో 33 మందికి తప్ప మిగతా వారందరికీ ఈ కేవైసీ పూర్తయిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ రాని వారికి తదుపరి అప్డేట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. హౌసింగ్ ఏఈ శరత్ మాట్లాడుతూ మండలంలో 670 ఇల్లు పూర్తి చేశామని తెలిపారు. కొత్తగా 868 ఇళ్లకు దరఖాస్తులు వచ్చి ఉన్నాయని అన్నారు. ఇంకా కొత్తగా ఇల్లు కావాల్సిన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఎస్సీ ఎస్టీలకు 75000 బీసీలకు 50,000 అదనంగా నిర్మాణాలకు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. వెలుగు ఏపీఎం వనజాక్షి మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో 25 కోట్ల రుణాలు టార్గెట్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సర్వే చేపట్టి ప్రతి సభ్యురాలికి రుణం మంజూరు చేసేందుకు కృషి చేస్తాం అన్నారు. చిన్న పరిశ్రమలు పెట్టుకునే మహిళలకు లక్షకు 35 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళా ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు గ్రామాల్లో ప్రతినెల సమావేశాలు పెట్టి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఏఈ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ మండలంలో పిఆర్ కు సంబంధించి 35 పనులు పూర్తి అయ్యాయని పది పనులు పురోగతిలో ఉన్నాయని తాను కొత్తగా మండలంలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది అని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు ,వైద్య విద్యా ,విద్యుత్ అధికారులు తమ తమ విభాగాల వివరాలను ఈ సందర్భంగా వివరించారు. చివరగా తాహాసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ హౌసింగ్ కు సంబంధించిన సర్టిఫికెట్లు విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు రెవెన్యూ పరంగా రికార్డులు సక్రమంగా ఉంటే వెంటనే పూర్తి చేసి పంపించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా రెవెన్యూ సంస్థలపై ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలో సమస్యలపై ఎవరు గలమెత్తక పోవడం విశేషం. వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, ఈవోపీ నారాయణ, ఆర్ ఐ అరుణ్ తేజ, కో ఆప్షన్ సభ్యులు నాగూర్ భాష, ఎంపీటీసీలు రాజేశ్వరి, గుమ్మడి వెంకటసుబ్బ యాదవ్ ,అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డే

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవిన్యూ డే వేడుకలను ఇంచార్జ్ తహసీల్దార్ అనీల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు,మండల మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, రెవిన్యూ సిబ్బంది రిటైర్డ్ రెవిన్యూ సిబ్బంది పాల్గొని ప్రసంగించారు. ఇంచార్జి తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అందించే సేవల ప్రాముఖ్యతను విశేషాలను ప్రజలకు వివరించారు. ఏఎంసీ చైర్మన్ ఆరికట్ల జనార్దన్ నాయుడు మాట్లాడుతూ భూముల యొక్క వివరాలు గ్రామస్థాయిలో ప్రజలకు తెలియపరుస్తూ వారి సేవాలానుగుణంగా ప్రతి సంవత్సరం రెవిన్యూ డే వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం రిటైర్డ్ సీనియర్ రెవిన్యూ సిబ్బందిని మండల రెవిన్యూ అధికారులు ఘనంగా సన్మించారు. రెవిన్యూ డే వేడుకలను దిగ్విజయంగా పూర్తిచేసినందుకు ఇంచార్జ్ తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల రెవిన్యూ అధికారులు, గ్రామ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం: ఎంపిడివో

విశాలాంధ్ర-రాపూరు : 11వఅంతర్జాతీయ యోగా దినోత్సవం ఈనెల 21 వ తేది శనివారం సందర్భంగా రాపూరు లో యోగాంధ్ర డే జరగబోయే కార్యక్రమానికి మండలంలో అన్ని ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించబోతున్నామని మండల అభివృద్ధి అధికారిణి మారెళ్ల.భవాని మీడియాకు తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ఆదేశాల మేరకు మండలంలో ని 18 సచివాలయాలలోనూ,పంచా యితీ కార్యాలయాలలోను, మండల పరిషత్ కార్యాలయాలలోనూ జరుపబోతున్నామని తెలిపారు. ముఖ్యంగా ఎంపిపి, జెడ్పీటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ లు, వార్డు మెంబర్లు వారి వారి సచివాలయాల పరిధిలో పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఒక్క రు పాల్గొనవలసినదిగా భవాని తెలిపారు.

బాలుర ఉన్నత పాఠశాలలో సక్షమ్ స్థాపన దినోత్సవం

విశాలాంధ్ర-కావలి: కావలి తుమ్మల పెంట రోడ్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సక్షమ్ స్థాపన దినోత్సవం జరిగింది. సక్షమ్ సంస్థ జూన్ 20 వ తేదీ 2008 వ సంవత్సరంలో నాగపూర్ లో నూతనముగా స్థాపించబడింది. ఇప్పుడు సక్షమ్ సంస్థ దేశావ్యాప్తంగా దివ్యాంగులకి ఎన్నో సహకారాలను అందిస్తుంది. ఈసంస్థాపన కార్యక్రమం ముఖ్య అతిధులుగా లాయర్ సాయి ప్రసాద్ , కావలి వెలుగు సి సి చిరంజీవి సక్షమ్ కార్యకర్తలు పి. నాగమణి, యమ్ వేణుగోపాల్ రావు, జిటి తిరుపతి స్వామి, అమరావతి, సుబ్బారావు ప్రసాద్, పాల్గొన్నారు

డాక్టర్ కంచర్ల రామయ్యకు
నివాళులర్పించిన సిపిఐ నాయకులు

విశాలాంధ్ర- కందుకూరు : స్థానిక ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రకాశం విద్యాసంస్థల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య భౌతిక దేహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వి వి ప్రసాద్, సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాల కొండయ్య, రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు కే వీరారెడ్డి బుధవారం రామయ్య భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుమారులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రామయ్యతో వారికున్న అనుబంధాన్ని గుర్తుకు తెచ్చుకొని ఆవేదన చెందారు. విద్యార్థి దశలో ప్రజానాట్యమండలి కళాకారునిగా ఆయనతో వారికున్న అనుబంధం తలుచుకొని బాధపడ్డారు. నిరంతరం సిపిఐ ఉద్యమాలకు ఎల్లవేళలా ఆయన అందించిన సహాయ సహకారాలను ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సిపిఐ మరువలేదని అలాంటి మంచి మనసున్న వ్యక్తి మన మధ్య లేకపోవడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. అదేవిధంగా కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, నాయకులు వై ఆనందమోహన్ కంచర్ల రామయ్య భౌతిక దేహానికి నివాళులర్పించారు .

మనుబోలులో రెవెన్యూ డే

విశాలాంధ్ర-మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు తాహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రెవెన్యూ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ డే అధ్యక్షులు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మనుబోలులోరెవెన్యూ డే ర్యాలీ చేస్తున్నామన్నారు. తాము చేసే పనులు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సేవలు అందిస్తున్నాం అనే దానిపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు అందరం కలసి రెవెన్యూ డే నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మిత్రులకు అందరికీ అందుబాటులో ఉండి రెవెన్యూ అధికారులు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు. తాహసిల్దార్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరారు. డిప్యూటీ తాహసిల్దార్ ప్రదీప్ , ఆర్ ఐ అరుణ్ తేజ, మండల సర్వేరు అనురూప్, వి ఆర్ ఓ లు: నాగార్జున రెడ్డి, శ్రీనివా సులు, మురళి ,నాగేంద్ర, బుజ్జియ్య, రాకేష్, వెంకయ్య ,సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు ఎంవిఐ గా అనిల్ కుమార్

విశాలాంధ్ర-కందుకూరు : నెల్లూరు జిల్లా కందుకూరు ప్రాంతీయ రవాణాశాఖాధికారి కార్యాలయము లో మోటారు వాహనముల తనిఖీ అధికారిగా జంగాల అనిల్ కుమార్ ని నియమించడం జరిగినది. ఈ మధ్య కాలంలో జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ మోటారు వాహనముల తనిఖీ అధికారిగా పనిచేయుచున్న అనిల్ కుమార్ని కందుకూరు ఎంవిఐగా శుక్రవారం బాధ్యతలను చేపట్టడం జరిగినది. కందుకూరు ఎంవిఐగా పనిచేస్తున్న చెన్నారి రాంబాబుని ఇంతకముందు పనిచేస్తున్న నెల్లూరు జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఎంవిఐగా వెళ్ళటం జరిగినదని, కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖాధికారి టి.వి.నాగలక్ష్మీ తెలియచేశారు.

తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ శ్యాంసుందర్ రాజ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసి రెవెన్యూ డే వేడుకలు జరుపుకున్నారు.ప్రజలతో మమేకమై వేగంగా రెవెన్యూ సంబంధిత పనులు చేయడంలో ముందు టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు,రీ సర్వే డి టి మంజుల, ఆర్ఐ సునీల్,వి ఆర్ ఓ లు,వి ఆర్ఏలు పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -ఉదయగిరి: పట్టణంలోని బీసీ కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలలో మలేరియా వ్యాధి నివారణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ గాజుల నౌషాద్ బాబు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు నీటి నిల్వలు లేకుండా ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్, చెన్నయ్య, నూర్జహాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాంధ్రకు ఏర్పాట్లు పూర్తి:జెసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శని వారం జరగబోవు జిల్లాస్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ కోరారు. శుక్రవారం ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఏర్పాట్లు ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమానికి ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా,బాధ్యతగా నిర్వహించాలన్నారు. యోగా ఔత్సాహికులు అందరూ ఉదయం 6 గంటలకు స్టేడియంకు చేరేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక చికిత్స పరికరాలను, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచవలసిందిగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి సూచించారు. అలాగే అంతరాయంలేని విద్యుత్ సరఫరాకు చర్యలుతీసుకోవాలని విద్యుత్ అధికారికి సూచించారు. కార్యక్రమ అనంతరం క్షేమంగా తిరిగి వెళ్లేలా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా మున్సిపల్ కమిషనర్, డిఈఓలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్డిఓ అనూష, డిఎస్డిఓ యతిరాజ్, డియంహెచ్ఓ సుజాత, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, విద్యుత్ ఎస్ ఈ విజయన్, డీఈవో బాలాజీ రావు, ఆర్ఐఓ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో అన్ని కమిటీలను పూర్తి చేస్తాం:టిడిపి

విశాలాంధ్ర- ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి చెందిన పార్టీ కమిటీల ఎన్నికలు, అనుబంధ సంఘాల ఎన్నికలు కూడా త్వరలో పూర్తి చేస్తామని టిడిపి సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇంటింటికి సోమిరెడ్డి కుటుంబం కార్యక్రమంలో భాగంగా మండలంలోని మామిడిపూడి పంచా యతీలో సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సోమిరెడ్డి శృతి రెడ్డిలు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు, అలాగే ప్రభుత్వం పథకాలు అన్యాయా లేదా అనే విషయాలను గడపగడపకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముత్తుకూరు మండలం పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని పార్టీకి చెందిన ప్రతి కమిటీని త్వరలో ఎన్నికలు నిర్వహించి ఆయా పదవులు పూర్తి చేస్తామన్నారు. అలాగే పార్టీకి అనుబంధంగా ఉన్నటువంటి వివిధ సంఘాలలో కూడా కమిటీలను పూర్తి చేస్తామన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లోనే, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిపై పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. ప్రస్తుతం పార్టీ అధికారంలోకి వచ్చాక మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో ఈనెల 27వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో 30 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గం లోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సర్వేపల్లి సాధన సమితి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఇంటింటికి వెళ్లినప్పుడు కొందరు తమ సమస్యలను వినిపించు కుంటున్నారని ఆయా సమస్యలను పరిష్కరించేందుకు వారి వద్ద నుండి అర్జీలను కూడా తీసుకోవడం జరుగుతుందని వాటిని పరిశీలించి వారి సమస్యల పరిష్కారాన్ని కూడా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు నీలం మల్లికార్జున యాదవ్, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, సుబ్బారావు, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కావలి విజయ్ కుమార్, శోభన్, జనార్దన్, దండు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, రావూరు హరేంద్ర నాథ్ రెడ్డి, కామిరెడ్డి ప్రతాపరెడ్డి, భాష, కరిముల్లా, అక్కయ్య గారు ఏడుకొండలు, బో లిగర్ల శ్రీను, శంకర్ ,నన్నం దీనయ్య, ఎల్లయ్య, రవి, అలి ముత్తు,బిజెపి మండల అధ్యక్షులు వేపాలెం సంపత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వేపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి, పద్మనాభ రెడ్డి, మామిడాల సీనయ్య, రాగల శివకృష్ణ దాస రీరమేష్, పట్టపూ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగా డే కార్యక్రమాన్ని
జయప్రదం చేయండి: జడ్పిటిసి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: యోగా డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జడ్పిటిసి ఇంటూరి భారతి అన్నారు. శుక్రవారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ పొనుగోటి మౌనిక అధ్యక్షన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి ఇంటూరి భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు తమ శాఖల పురోగతిని చదివి వినిపించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి ఇంటూరి భారతి మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్ర దేవ్, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చెన్నకే శవు లు, ఎంఈఓ రవికుమార్, విద్యుత్ ఏఈ మధు బాబు, ఆర్ డబ్ల్యూఎస్ఏఈ నాయబ్ రసూల్, పంచాయతీ రాజ్ ఏఈ ఈ శ్రీరామ్,శ్రీనివాసులు, మండల వ్యవసాయ శాఖ అధి, కారి శేషారెడ్డి ఏపీఓ దయా సాగర్ ఎంపీటీసీలు చింతలపూడి రవీంద్ర, చౌడబోయిన యానాది, వడ్లమూడి జయమ్మ, సర్పం చ్లు ఇరు పని సతీష్ , చెన్నె బోయిన ఓబులు కొండయ్య దేగా వెంకటేశ్వర్లు, వింజం వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు

ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక అసెంబ్లీ నియోజక వర్గంలోని ఓటరు జాబితాలలో అభ్యంత రాలు తెలపాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ మురళి కోరారు శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో 8 మండలాల తాసిల్దార్లతో సమావేశం జరిగింది ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయ కులు నాయకులు ఓటర్లు ఒక ప్రాంతంలో నివాసం ఉంటే వేరే వార్డుల్లో ఉన్నారని వాటిని సరిచేయాలని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు

రికార్డ్ అసిస్టెంట్కు సన్మానం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యుటేషన్ పై పని చేస్తూ జూన్ 30వ తేదీన పదవీ విరమణ చేయబోతున్న రికార్డు అసిస్టెంట్ యనమల సుబ్బారావుని విధుల నుండి విడుదల సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు